TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

ఆక్సిజన్ తెలంగాణ

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 168 | ఆదివారం 01 నవంబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

జీఎస్ఎల్వీ-ఎఫ్18 ప్రయోగం విజయవంతం..

ఇస్రోకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు





హైదరాబాద్,

శుక్రవారం అర్ధరాత్రి 11.51 గంటలకు ఆంధ్రప్రదేశ్‌లోని షార్ (శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్) నుంచి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. దీని ద్వారా అత్యాధునిక నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌విఎస్-03 ని నింగిలోకి పంపింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్రోను ప్రశంసిస్తూ.. శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, సాంకేతిక సిబ్బందికి అభినందనలు తెలిపారు.అత్యాధునిక నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌విఎస్-03 ద్వారా భారత నావిగేషన్ సామర్థ్యాలకు మరింత బలం చేకూరుతుందని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు. రవాణా, విమానయానం, సముద్ర నావిగేషన్ రంగాలకు మెరుగైన సేవలు అందుతాయన్నారు. పర్యవేక్షణ, అత్యవసర సేవల్లోనూ కీలకంగా మారనుందని తెలిపారు. ఇస్రో విజయం యావత్ దేశానికి గర్వకారణమన్న సీఎం.. భవిష్యత్తులో ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



సర్దార్ పటేల్ 151వ జయంతి.. జాతీయ ఐక్యతా

దివస్ సందర్భంగా ప్రముఖుల నివాళులు!

భారత ఉక్కు మనిషి , దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా ఇవాళ (అక్టోబర్ 31) దేశవ్యాప్తంగా 'జాతీయ ఐక్యతా దివస్' ఘనంగా జరుపుకుంటున్నారు. రాజధాని ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా పలువురు నాయకులు పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు.. 40 మంది

అభ్యర్థులతో ఆప్ తొలి జాబితా..

పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కసరత్తు ప్రారంభించింది. 2027లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోయే 40 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను ప్రకటించింది. ముఖ్యమంత్రి భగవంత్ మాన్ మరోసారి ధురి నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. అసెంబ్లీ స్పీకర్ కుల్తార్ సింగ్ సంధ్వాన్‌కు కోట్‌కపురా టికెట్ కేటాయించారు.

యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని

దర్శించుకున్న గవర్నర్ దంపతులు..



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ఆయన సతీమణి జానకి శుక్లా దర్శించుకున్నారు. శ్రీ జనార్ధనానంద సరస్వతి స్వామి సంస్కృతి ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 28 నుంచి దేవస్థానంలో తెలంగాణ వేద విద్వన్మహాసభలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి నేడు (శనివారం) గవర్నర్ దంపతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా యాదగిరిగుట్టపై ఉన్న అతిథి గృహం వద్దకు చేరుకున్న గవర్నర్‌కు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఘనస్వాగతం పలికారు.

తెలంగాణలో క్రాప్ హాలిడేపై

మంత్రి తుమ్మల క్లారిటీ



తెలంగాణలో ప్రభుత్వం ఎక్కడా క్రాప్ హాలిడే ప్రకటించలేదని స్పష్టం చేశారు. ఈరోజు (శనివారం) హైదరాబాద్‌లో మీడియాతో మంత్రి తుమ్మల మాట్లాడారు. క్రాప్ హాలిడేపై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న ప్రచారం అవాస్తవమని.. రైతులు ఈ విషయాన్ని నమ్మొద్దని అన్నారు. ఎల్‌నినో ప్రపంచవ్యాప్త విపత్తు అని.. ఈ విషయంలో ముందస్తు జాగ్రత్తలను తాము తీసుకుంటున్నామని తెలిపారు. ఆరు నెలలుగా రైతన్నలకు ఎల్‌నినోపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు.



తమిళనాడులో జైలు నుంచి ఖైదీల పరారీ..

కీలక అధికారిపై వేటు వేసిన సీఎం విజయ్

తమిళనాడులోని థేని జిల్లా జైలు నుంచి 17 మంది విచారణ ఖైదీలు తప్పించుకున్న ఘటనపై ముఖ్యమంత్రి విజయ్ తీవ్రంగా స్పందించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు చేపట్టారు. డిప్యూటీ జైలు సూపరింటెండెంట్‌ను సస్పెండ్ చేయాలని ఆదేశించడంతో పాటు జైలు సిబ్బందిని బదిలీ చేయాలని నిర్ణయించారు.థేని జిల్లా తెక్కంపట్టి సబ్‌జైలు నుంచి అక్టోబర్ 26వ తేదీ సోమవారం రాత్రి 17 మంది విచారణ ఖైదీలు తప్పించుకున్నారు. జైలు భద్రతా సిబ్బందిపై దాడి చేసి ఖైదీలు బయటకు పారిపోయారు. ఖైదీల్లో ఒకరు మూర్ఛ వచ్చినట్లు నటించి వైద్య సహాయం కోరినట్లు వెల్లడించారు.

ప్రైవేట్ ఆసుపత్రులకు లబ్ధి

చేకూరుస్తున్న ఎమ్మెల్యే: మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఫైర్



హైకోర్టు ఆదేశాలను

ధిక్కరిస్తూ కూల్చివేతలకు పాల్పడిన హైడ్రా.. బాధితుల ఆరోపణలు



పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు.. 40 మంది అభ్యర్థులతో ఆప్ తొలి జాబితా..

ఇంటర్నెట్ డెస్క్:

పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కసరత్తు ప్రారంభించింది. 2027లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోయే 40 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను ప్రకటించింది. ముఖ్యమంత్రి భగవంత్ మాన్ మరోసారి ధురి నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. అసెంబ్లీ స్పీకర్ కుల్తార్ సింగ్ సంధ్వాన్‌కు కోట్‌కపురా టికెట్ కేటాయించారు. ఎన్నికలకు ఇంకా కొన్ని నెలల సమయం ఉండగానే అభ్యర్థులను ప్రకటించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నివాసంలో శుక్రవారం పార్టీ ముఖ్య నేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి భగవంత్ మాన్, పార్టీ పంజాబ్ ఇన్‌ఛార్జి మనీశ్ సిసోడియా తదితరులు పాల్గొన్నారు. అభ్యర్థుల ఎంపికపై చర్చించిన అనంతరం రాజకీయ వ్యవహారాల కమిటీ ఆమోదంతో శనివారం తొలి జాబితాను విడుదల చేశారు. పంజాబ్‌లో మొత్తం 117 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. తొలి జాబితాలో 40 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. మిగిలిన స్థానాలకు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కొనసాగనుంది. తొలి జాబితాలో ముఖ్యమంత్రి, మంత్రులకు చోటు కల్పించారు. లూధియానా వెస్ట్ నుంచి పోటీ చేయనున్న మంత్రి సంజీవ్ అరోరా ప్రస్తుతం జైలులో ఉన్నారు. ఆయనకు పార్టీ మరోసారి టికెట్ కేటాయించడం చర్చనీయాంశంగా మారింది. పంజాబ్‌లో ప్రస్తుత అసెంబ్లీ గడువు 2027 మార్చి 16తో ముగియనుంది. ఎన్నికలు వచ్చే ఏడాది ఫిబ్రవరి లేదా మార్చిలో జరిగే అవకాశం ఉంది. అయితే ఎన్నికల సంఘం ఇంకా అధికారిక షెడ్యూల్ ప్రకటించలేదు.

తమిళనాడులో జైలు నుంచి ఖైదీల పరారీ.. కీలక అధికారిపై వేటు వేసిన సీఎం విజయ్

ఇంటర్నెట్ డెస్క్:

తమిళనాడులోని థేని జిల్లా జైలు నుంచి 17 మంది విచారణ ఖైదీలు తప్పించుకున్న ఘటనపై ముఖ్యమంత్రి విజయ్ తీవ్రంగా స్పందించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు చేపట్టారు. డిప్యూటీ జైలు సూపరింటెండెంట్‌ను సస్పెండ్ చేయాలని ఆదేశించడంతో పాటు జైలు సిబ్బందిని బదిలీ చేయాలని నిర్ణయించారు.థేని జిల్లా తెక్కంపట్టి సబ్‌జైలు నుంచి అక్టోబర్ 26వ తేదీ సోమవారం రాత్రి 17 మంది విచారణ ఖైదీలు తప్పించుకున్నారు. జైలు భద్రతా సిబ్బందిపై దాడి చేసి ఖైదీలు బయటకు పారిపోయారు. ఖైదీల్లో ఒకరు మూర్ఛ వచ్చినట్లు నటించి వైద్య సహాయం కోరినట్లు అధికారులు వెల్లడించారు. గది తలుపు తెరిచిన సిబ్బందిపై ఖైదీలు దాడి చేసి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ జైలు సూపరింటెండెంట్‌ను సస్పెండ్ చేయాలని ముఖ్యమంత్రి విజయ్ ఆదేశించారు. విధుల్లో ఉన్న ఇతర సిబ్బందిని కూడా బదిలీ చేయాలని సూచించారు. ఇప్పటికే ఈ ఘటనకు సంబంధించి తొమ్మిది మంది జైలు సిబ్బందిపై సస్పెన్షన్ చర్యలు చేపట్టారు. ఖైదీలు తప్పించుకున్న వెంటనే పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు . డ్రోన్ల సహాయంతో అటవీ ప్రాంతాల్లోనూ గాలింపు చేపట్టారు. తప్పించుకున్న 17 మందిని 43 గంటల్లో తిరిగి పట్టుకున్నట్టు పోలీసులు తెలిపారు. అనంతరం వారిని కట్టుదిట్టమైన భద్రత ఉన్న కేంద్ర కారాగారాలకు తరలించే ప్రక్రియ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో జైళ్ల శాఖ ఉన్నతాధికారుల స్థాయిలో మార్పులు చేపట్టారు. జైళ్ల శాఖ డీజీపీగా ఉన్న సందీప్ రాయ్ రాథోడ్‌ను బదిలీ చేసి, ఆయన స్థానంలో కె. శంకర్‌ను నియమించారు. జైళ్లలో సీసీ కెమెరాలు, తనిఖీ పరికరాలు, భద్రతా వ్యవస్థలను మెరుగుపరచాలని ప్రభుత్వం నిర్ణయించింది.

యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న గవర్నర్ దంపతులు..

యాదాద్రి,

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ఆయన సతీమణి జానకి శుక్లా దర్శించుకున్నారు. శ్రీ జనార్దనానంద సరస్వతి స్వామి సంస్మృతి ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 28 నుంచి దేవస్థానంలో తెలంగాణ వేద విద్వన్మహాసభలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి నేడు (శనివారం) గవర్నర్ దంపతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా యాదగిరిగుట్టపై ఉన్న అతిథి గృహం వద్దకు చేరుకున్న గవర్నర్‌కు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఘనస్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ దంపతులు శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకోగా.. అర్చకులు వేదమంత్రాలతో వేదాశీర్వచనం అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి భవానీ శంకర్ స్వామివారి జ్ఞాపికతో పాటు ప్రసాదాలను గవర్నర్‌కు అందజేశారు. అనంతరం దేవస్థానం రూపొందించిన 2027 నూతన వార్షిక



క్యాలెండర్‌ను శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి భవానీ శంకర్, జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు సభ్యుడు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



సర్దార్ పటేల్ 151వ జయంతి.. జాతీయ ఐక్యతా దివస్ సందర్భంగా ప్రముఖుల నివాళులు!

ఢిల్లీ,

భారత ఉక్కు మనిషి , దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా ఇవాళ (అక్టోబర్ 31) దేశవ్యాప్తంగా 'జాతీయ ఐక్యతా దివస్' ఘనంగా జరుపుకుంటున్నారు. రాజధాని ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా పలువురు నాయకులు పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఢిల్లీలో ప్రముఖుల అంజలి

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి: ఢిల్లీలో ఏర్పాటు చేసిన స్మారక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సీ.పీ. రాధాకృష్ణన్ పటేల్‌కు పుష్పాంజలి ఘటించారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సంధూ, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా తదితరులు పాల్గొని పటేల్ చేసిన సేవలను స్మరించుకున్నారు. మహారాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కూడా పటేల్ జయంతి సందర్భంగా ప్రత్యేక నివాళులర్పించారు.

ప్రధాని నరేంద్ర మోదీ సందేశం

ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. సర్దార్ పటేల్‌ను 'అఖండ భారత్ శిల్పి' అని కొనియాడారు. బలమైన, సమర్థవంతమైన, స్వయంసమృద్ధి కలిగిన భారతదేశ నిర్మాణానికి పటేల్ తన జీవితాన్ని అంకితం చేశారని, ఆయన



త్యాగం వికసిత భారత్ నిర్మాణానికి ప్రేరణ అని పేర్కొన్నారు.

హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు

సర్దార్ పటేల్ ఆధునిక భారతదేశానికి పునాది వేసిన శిల్పి అని కొనియాడారు. సంస్థానాలను విలీనం చేసి దేశాన్ని ఒక్కటిగా నిర్మించడంలో ఆయన చూపిన ధైర్యం, సుదూర ఆలోచన చరిత్రాత్మకమైనవని పేర్కొన్నారు. ఆల్ ఇండియా సర్వీసెస్ ను ఏర్పాటు చేసి దేశ పాలనా వ్యవస్థకు బలమైన ఆధారాన్ని అందించారని, ఖేడా, బార్డోలీ సత్యాగ్రహాల ద్వారా రైతుల హక్కుల కోసం పోరాడారని అమిత్ షా గుర్తుచేశారు.

తెలంగాణలో క్రాప్ హాలిడేపై మంత్రి తుమ్మల క్లారిటీ

హైదరాబాద్,

రాష్ట్రంలో క్రాప్ హాలిడేపై తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్లారిటీ ఇచ్చారు. తెలంగాణలో ప్రభుత్వం ఎక్కడా క్రాప్ హాలిడే ప్రకటించలేదని స్పష్టం చేశారు. ఈరోజు (శనివారం) హైదరాబాద్‌లో మీడియాతో మంత్రి తుమ్మల మాట్లాడారు. క్రాప్ హాలిడేపై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న ప్రచారం అవాస్తవమని.. రైతులు ఈ విషయాన్ని నమ్మొద్దని అన్నారు. ఎల్‌నినో ప్రపంచవ్యాప్త విపత్తు అని.. ఈ విషయంలో ముందస్తు జాగ్రత్తలను తాము తీసుకుంటున్నామని తెలిపారు. ఆరు నెలలుగా రైతన్నలకు ఎల్‌నినోపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అధిక నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా ఆరుతడి, సమీకృత పంటల సాగుకు ప్రోత్సాహం కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు.

రైతన్నలు ఆయిల్‌పామ్ సాగు వైపు మొగ్గు చూపాలి..

ప్రతి వారం వాతావరణం, వర్షపాతం, భూగర్భ జలాల వివరాలను అన్నదాతలకు చేరవేస్తున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. రైతులకు సబ్సిడీపై ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో 365 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించి, రైతన్నలకు అండగా తమ ప్రభుత్వం ఉందని స్పష్టం చేశారు. ఖరీఫ్ పంటలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నామని చెప్పారు. అన్నదాతలకు కనీస మద్దతు ధర కంటే ఎక్కువ ధర లభిస్తోందని తెలిపారు. రైతన్నలను నష్టాల నుంచి కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు దీర్ఘకాలిక ఆదాయం వస్తోందని.. ప్రభుత్వ ప్రోత్సాహకాలు కల్పిస్తోందని వెల్లడించారు. నవంబర్ నుంచి మార్చి వరకు మొత్తం 35.21 లక్షల ఆయిల్‌పామ్ మొక్కలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. రైతన్నలు ఆయిల్‌పామ్ సాగు వైపు మొగ్గు చూపాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

ప్రైవేట్ ఆసుపత్రులకు లబ్ధి చేకూరుస్తున్న ఎమ్మెల్యే: మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఫైర్

మహబూబ్‌నగర్,

: ఇప్పటికైనా జడ్చర్ల ప్రభుత్వాసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బందిని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సి. లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం జడ్చర్లలో అంబేద్కర్ కళా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.



ఆసుపత్రి బాగా లేదంటూ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తద్వారా ప్రైవేట్ ఆస్పత్రులకు లబ్ధి చేకూరుస్తున్నారని ఎమ్మెల్యే వైఖరిని ఎండగట్టారు. వైద్యులు, సిబ్బంది ఉంటే ఆసుపత్రికి పేషంట్స్ వస్తారా? లేక పేషంట్స్ వస్తే వైద్యులు వస్తారా? అని ఎమ్మెల్యేను ఆయన ప్రశ్నించారు. జడ్చర్ల, మిడ్జిల్ మండలాల పరిధిలోని 50 గ్రామాల ప్రజలు ఈ ఆసుపత్రికి వస్తారని వివరించారు. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిది బాధ్యతారాహిత్యం అని విమర్శించారు.జడ్చర్ల నియోజకవర్గంలో సమస్యల పరిష్కారాన్ని వదిలేసి ఎటువంటి రాజకీయాలు నడుస్తున్నాయో చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. హుందాగా రాజకీయాలు చేయాలని చాలా సార్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేకు చెప్పానని తెలిపారు. ఎమ్మెల్యే సంస్కారం ఏమిటనేది ప్రజలంతా చూస్తున్నారని అన్నారు.జడ్చర్లకు మూడేళ్ల కిందట నీళ్లు వస్తే ఇప్పటికీ అదే వీడియో పెట్టి చూపిస్తున్నారంటూ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వ్యవహారశైలిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆ తర్వాత ఎప్పుడూ నీళ్లు రాలేదని చెప్పారు. నీ స్వగ్రామంలోని అసైన్డ్‌ల్యాండ్‌ను డబుల్ బెడ్ రూం ఇళ్లకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేటాయించామని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.



నాగార్జునసాగర్

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కరువు ప్రాంతాలలో అనుముల మరియు గుర్రంపోడు మండలాలను చేరుస్తూ,ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం,మూడు రోజుల క్రితమే ప్రభుత్వ ఉన్నతాధికారులతో చర్చించి కరువు మండలాలకు గుర్తింపునకు ప్రత్యేక చొరవ చూపించిన

స్థానిక శాసనసభ్యులు

గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు

భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

దేశ ఐక్యత, సమగ్రత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు ఇందిరా గాంధీ గారు. దేశ చరిత్రలో ఆమె చేసిన సేవలు, నాయకత్వం చిరస్మరణీయంగా నిలిచిపోతాయి.

ఆమె ఆశయాలు, దేశ సేవా స్ఫూర్తి మనందరికీ ఎల్లప్పుడూ ఆదర్శప్రాయంగా నిలవాలి.

ఆ మహానేతకు ఇదే మా ఘన నివాళి

చింతల నిర్మలా రెడ్డి తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు







నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా నకిరేకల్ పట్టణ కూడలిలో ఉన్న ఆమె విగ్రహానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం, దేశ ఐక్యత కోసం ఇందిరా గాంధీ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దేశం గర్వించదగ్గ ధీరవనిత..

భారత రాజకీయ చరిత్రలో చెరగని సంతకం



దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా విశేష సేవలందించి, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ గారు
ఆమె ధైర్యసాహసాలు, ప్రజాసేవా స్ఫూర్తి, దేశం పట్ల అంకితభావం చిరస్మరణీయం.
శ్రీమతి ఇందిరా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ
నేనావత్ దేవరన్ నాయక్
యువనేత దేవరకొండ

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు.



తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు.
ఈ సందర్భంగా ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలను, దేశ సమగ్రత, సమైక్యత కోసం ఆమె చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. దేశ అభివృద్ధికి ఆమె అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




పెద్దతండలో పీఏసీఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు.





తుర్కపల్లి మండలం పెద్దతండ గ్రామంలో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన పీఏసీఎస్ (గ్రూజూ) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే ప్రజాపాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు ధాన్యం విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.



భారతదేశపు మొట్టమొదటి, ఏకైక మహిళా ప్రధానమంత్రి, అన్ని మతాల అన్ని వర్గాల ప్రజలను ఆదరించి భారత దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఉక్కు మహిళా
శ్రీమతి ఇందిరా గాంధీ గారిని
వర్ధంతి సందర్భంగా, వారికి
ఘన నివాళులు అర్పిస్తున్నాము.
వేముల వీరేశం
ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసన సభ్యులు



నకిరేకల్ ప్రజలే నా బలం ప్రజల ఆశలు, ఆకాంక్షలే నా లక్ష్యం. నకిరేకల్ అభివృద్ధి కోసం ప్రజలతో కలిసి ముందుకు సాగుతున్న నాయకుడు వేముల వీరేశం అన్న



నాగార్జునసాగర్ఏ:

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కరువు ప్రాంతాలలో అనుముల మరియు గుర్రంపోడు మండలాలను చేరుస్తూ,ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం,మూడు రోజుల క్రితమే ప్రభుత్వ ఉన్నతాధికారులతో చర్చించి కరువు మండలాలకు గుర్తింపునకు ప్రత్యేక చొరవ చూపించిన,

స్థానిక శాసనసభ్యులు,
గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు.

ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్







బోడుప్పల్: భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి, ఇందిరానగర్ కాలనీలోని ఇందిరా గాంధీ విగ్రహానికి బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ.. దేశ సమగ్రత, అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. దేశాభివృద్ధిలో ఆమె పోషించిన పాత్ర, ప్రజల పట్ల ఆమెకు ఉన్న నిబద్ధత నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నకిరేకల్

లగడ్డ వద్ద కొనుగోలు కేంద్రంలో వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.





RNI.No. TELTEL/2010/32434
ఆవేదనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

పత్రికా స్వేచ్ఛపై గొడ్డలిపెట్టు



పత్రికా స్వేచ్ఛకు, పరిశోధనాత్మక జర్నలిజానికి తీవ్ర ముప్పు వాటిల్లే డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డిపిడిపి యాక్ట్)ను ప్రభుత్వం తీసుకు వచ్చింది. దీనిపై దేశవ్యాప్తంగా మీడియా సంస్థలు, ఎడిటర్స్ గిల్డ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ కొత్త చట్టం లోని కొన్ని నిబంధనలువల్ల వార్తా సంస్థల న్యూస్‌రూమ్‌ల కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉందని సుప్రీం కోర్టుకు మంగళవారం విన్నవించాయి. దీంతో సుప్రీంకోర్టు తక్షణం స్పందించి ప్రతివాదులకు నవంబర్ 17లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది. ఈ కొత్త చట్టం ప్రకారం ఎవరైనా అవినీతిపరులు, అక్రమార్కులని అనుమానం వస్తే వారి వ్యక్తిగత వివరాలు సేకరించి పరిశోధించడానికి ముందుగా వారి అనుమతి తప్పనిసరి. బ్రిటన్, ఐరోపా వంటి ప్రజాస్వామ్య దేశాల్లోనైతే ఈ విషయంలో జర్నలిస్టులకు పూర్తి స్వేచ్ఛ కల్పిస్తున్నారు. అలాగే ఈ కొత్త చట్టంద్వారా సమాచార హక్కు చట్టాన్ని బలహీనం చేశారు. చట్టం లోని సెక్షన్ 44(3) ద్వారా 2005 నాటి సమాచార హక్కు చట్టాన్ని సవరించారు. దీని ప్రకారం ప్రజా ప్రయోజనాలతో సంబంధం లేకుండా ఏ ప్రభుత్వ అధికారికి సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని 'ఆర్‌టిఐ' ద్వారా ఇవ్వడానికి వీల్లేదు. ఇంతేకాదు సమాచార వనరుల గోప్యతకు కూడా ఈ చట్టం భంగం కలిగిస్తుంది. జర్నలిస్టులకు రహస్యంగా వాస్తవాలు చెప్పే వ్యక్తుల వివరాలను అందించాలని ప్రభుత్వం కోరితే ఆ సమాచారాన్ని మీడియా సంస్థలు అందించవలసి ఉంటుంది. చట్టం లోని సెక్షన్ 36 ప్రకారం డేటాను సేకరించే విస్తృత అధికారం ప్రభుత్వానికి సంక్రమించింది. ఈ నిబంధనలను ఉల్లంఘించి ఎవరిదైనా వ్యక్తిగత డేటాను అనుమతి లేకుండా ప్రచురిస్తే లేదా చట్టాన్ని పాటించకపోతే ఆయా మీడియా సంస్థలపై లేదా స్వతంత్ర జర్నలిస్టులపై రూ. 200కోట్ల నుండి రూ. 250 కోట్ల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. అలాగే ఈ చట్టం కింద పౌరులకు తమ డేటాను తొలగించమని కోరే హక్కు ఉంటుంది. దాహరణకు ఒక వ్యక్తి ఏదైనా నేరం పై కేసు నమోదై కోర్టులో విచారణను ఎదుర్కొంటున్నప్పుడు, మీడియా ఆ వార్తను డిజిటల్‌గా పబ్లిష్ చేస్తే సంబంధిత నిందితుడు తన అనుమతి లేకుండా తన పేరు, ఫోటో వాడారని, ఆ వార్తను ఇంటర్నెట్ తొలగించాలని డిమాండ్ చేయవచ్చు. ఈ పరిస్థితి వల్ల ప్రజా ప్రయోజనార్థం రాసిన నిజమైన వార్తలు కూడా డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లనుంచి మాయమైపోయే ప్రమాదం ఉంటుంది. ఈ కఠినమైన నిబంధనల దృష్టా జర్నలిస్టులు స్వేచ్ఛగా తమ విధులను నిర్వహించడానికి, వార్తా మూలాల గోప్యతను కాపాడడానికి ప్రత్యేక మినహాయింపులు అవసరమని డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్ వాదిస్తోంది. 2018 నుండి 2021 వరకు ప్రతిపాదించిన చట్టం మునుపటి ముసాయిదాల్లో జర్నలిస్టులకు తమ వృత్తిపరమైన బాధ్యతల నిమిత్తం ప్రత్యేక మినహాయింపులు ఉండేవని, అయితే 2022 ముసాయిదాలో, 2023లో రూపొందించిన చట్టంలో ఈ మినహాయింపు తొలగించారని డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. దేశ చరిత్రలో బ్రిటిష్ పాలన లోనూ, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కాలం లోనూ పత్రికా స్వేచ్ఛను అణగదొక్కే సంఘటనలు ఎన్నో జరిగాయి. ఇప్పటికీ జరుగుతున్నాయి. మీడియాపై ఆంక్షలు విధించడం, చట్టాలను దుర్వినియోగం చేయడం, జర్నలిస్టులను వేధించడం వంటి సంఘటనలు జరిగాయి. 1951లో శాంతిభద్రతల పేరుతో పత్రికా స్వేచ్ఛపై కొన్ని పరిమితులు విధించారు. 19751977 లో ఎమర్జెన్సీ, 1988లో పరువునష్టం బిల్లు, 20092014లో ఇంటర్నెట్, సోషల్ మీడియా వేదికలపై నియంత్రణ, తదితర చర్యలు గతంలో ఉదాహరణగా నిలిచాయి. రాష్ట్రాల్లోని ప్రాంతీయ ప్రభుత్వాలు కూడా తమకు నచ్చని మీడియా సంస్థలపై అప్రకటిత నిషేధాజ్ఞలు విధించడం, కొందరి జర్నలిస్టులపై పోలీసులు తప్పుడు కేసులు బనాయించడం జరుగుతున్నాయి. 2003లో తమిళనాడులో ఒక ప్రముఖ ఆంగ్ల పత్రికలో వచ్చిన విమర్శనాత్మక వార్తా కథనాల కారణంగా ఆ పత్రికకు సంబంధించిన పాత్రికేయులు, ఉన్నతాధికారులకు అప్పటి రాష్ట్ర శాసనసభ జైలు శిక్ష విధించడం సంచలనం కలిగించింది. వార్తలుచదవండి ూశ్రీంశీ =ఘఎ – పొదుపు అంటే 'ఫైర్' అయితే 2004 జులైలో ఆ తీర్మానాన్ని వెనక్కు తీసుకున్నారు. 2026 అక్టోబరులో సుప్రీం కోర్టు ఈ కేసుకు సంబంధించిన విచారణలను నిరర్థకమైనవిగా పరిగణించి ముగించడం గమనార్హం. అయితే భావప్రకటనా స్వేచ్ఛకు సంబంధించిన ప్రశ్నలకు ఇంకా సమాధానాలు లభించలేదు. ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛ అనేది నిరంతరం సవాళ్లను ఎదుర్కొంటూనే ఉంది. కాలం మారినా, ప్రభుత్వాలు మారినా, అధికారంలో ఉన్న శక్తులు తమను ప్రశ్నించే మీడియా గొంతును అణచివేయడానికి చట్టాలను, అధికార యంత్రాంగాన్ని ఆయుధాలుగా వాడుకున్న సందర్భాలు స్పష్టంగా కనిపిస్తాయి. వ్యక్తిగత గోప్యత ముఖ్యమే అయినా, ప్రభుత్వ లేదా ప్రజా పదవుల్లో ఉన్నవారి దుష్ప్రవర్తనపై చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా పరిశీలన జరగకుండా అడ్డుకోవడానికి గోప్యతను ఒక సాధనంగా ఉపయోగించకూడదు. వ్యక్తుల గోప్యతను కాపాడటం, అధికారంలో ఉన్న వారిని ప్రశ్నించడానికి పాత్రికేయులకు అవకాశం కల్పించడం ఈ రెండూ పరస్పర విరుద్ధమైన లక్ష్యాలుగా ఉండకూడదు. ఈ రెండింటి మధ్య సమతుల్యతను చట్టమే కాపాడాలి.

మార్కెట్లోకి న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్

ఆవిష్కరించిన రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

అనంతపురం : అనంతపురం ఆర్ ఎఫ్ రోడ్ లోని శివ సాయి హోండా షోరూంలో ఇటీవల హోండా సంస్థ రూపొందించిన న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్ సరికొత్త ద్విచక్ర మోడల్స్ ను రాష్ట్ర రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %౦% యువతకు నచ్చే విధంగా హోండా సంస్థ వాహనాలను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శివ సాయి హోండా సంస్థ 21 సంవత్సరాలుగా సుదీర్ఘమైన సేవలు అందించి ప్రజల ఆదరణ పొందడం అభినందనీయమన్నారు. ఈ నేపథ్యంలో 21 వ వార్షికోత్సవం సందర్భంగా తీసిన లక్కీ డ్రా లో సత్య సాయి జిల్లా చెన్నే కొత్తపల్లికి చెందిన వంశీకృష్ణకు లక్కీ డ్రాలో లభించిన ఆపిల్ మొబైల్ ను మంత్రి చేతుల మీదుగా అందించారు. ఈ నేపథ్యంలో శివ సాయి హోండా అధినేత మల్లికార్జున




మాట్లాడుతూ వాహనదారులకు శివ సాయి హోండా రెండు దశాబ్దాలుగా సేవలందించి ఆదరణ పొందామని చెప్పారు. భవిష్యత్తులోనూ నాణ్యమైన నమ్మకమైన సేవలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ వీర్రాజు, సిటీ యూనియన్ బ్యాంకు మేనేజర్ రాజేష్ శివ సాయి హోండా సేల్స్ మేనేజర్ శేషాద్రి, సర్వీస్ మేనేజర్ షఫీ, టాటా గోల్డ్ ఇన్చార్జ్ రావు, శివ సాయి హోండా అకౌంటెంట్ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖర్చులతో సతమతం

అయోమయంలో 58 శాతం కుటుంబాలు వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్

న్యూఢిల్లీ :

పెరిగిన ధరలు, ఖర్చులతో దేశంలోని సగంపైగా కుటుంబాలు సతమతం అవుతోన్నాయి. ఖర్చులను ఎలా అధిగమించాలో అర్థం కావడం లేదని 58 శాతం కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేశాయని వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్‌లో తెలిపింది. వినియోగదారులు బ్రెండ్స్‌ను పరిశోధించే ఈ గ్లోబల్ లీసెర్చ్ సంస్థ 6,000పైగా కుటుంబాల అభిప్రాయాలతో.. ఖర్చా 3.0 అనే అధ్యయనం చేసింది. ఆ వివరాలు.. 2025 మార్చితో ముగిసిన త్రైమాసికంలో భారతీయుల కుటుంబాల సగటు వ్యయాలు 14 శాతం పెరిగి రూ.56,135కు చేరింది. ఇది ఆదాయం కంటే ఎక్కువని వెల్లడించింది. 2022లో సగటు త్రైమాసిక ఖర్చులు సుమారు రూ.42,000గా ఉన్నాయి.



గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలు, తక్కువ ఆదాయాలు గల వర్గాలు ఖర్చులలో ఏకంగా 18 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. అదే విధంగా నగరాల్లోని ఉన్నత ఆదాయ కుటుంబాల్లో కూడా త్రైమాసిక ఖర్చులలో 15 శాతం పెరుగుదల నమోదయ్యింది. భారతీయ కుటుంబాల్లో గత మూడేళ్లలో ఆర్థిక ఒత్తిడి విపరీతంగా పెరిగింది. వినియోగదారులు అవసరమైన ఖర్చులను, రుణ బాధ్యతలను సమతుల్యం చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. "ఖర్చులు పెరుగుతున్న నగర, గ్రామీణ ప్రాంతాల్లో చాలా కుటుంబాలు అవసరమైన వస్తువులు, పొదుపు, రుణ చెల్లింపులకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. వినియోగదారులు తమ ఎంపికలలో మరింత జాగ్రత్తగా ఉంటున్నారు. బ్రాండ్‌లకు ఇది ఒక కీలక సమయం. వారు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సరసమైన, అవసరమైన, బాధ్యతాయుతమైన విలువను అందించే విధంగా తమ వ్యూహాలను రూపొందించాలి." అని వరల్డ్‌ప్యానల్ బై న్యూమరేటర్ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ కె రామకృష్ణన్ అన్నారు. దేశంలోని 58 శాతం కంటే ఎక్కువ గృహాలు ఖర్చులను నిర్వహించడంలో ఇబ్బంది పడుతున్నాయని తమ రిపోర్ట్‌లో తేలిందన్నారు. ఇది గత సంవత్సరం 38 శాతంతో పోల్చితే చాలా ఎక్కువన్నారు. కేవలం 17 శాతం కుటుంబాలు మాత్రమే సౌకర్యవంతంగా జీవిస్తున్నాయన్నారు. మిగిలినవారు ఏదో విధంగా ఖర్చులను నిర్వహిస్తున్నాయన్నారు. బడ్జెట్‌లు కుంచించుకుపోతుండటంతో భారతీయ వినియోగదారులు తమ ఖర్చులను ప్రాథమిక అవసరాలపై కేంద్రీకరిస్తున్నారన్నారు. సుమారు 80 శాతం మంది అవసరమైన కిరాణా సామాగ్రిని మాత్రమే కొంటున్నట్లు తెలిపారు. చాలా మంది చౌకైన బ్రాండ్‌లకు మారుతున్నారు. ఆకస్మిక కొనుగోళ్లను తగ్గిస్తున్నారన్నారు.

RNI.No. TELTEL/2010/32434
ఆవేదనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

పేపర్‌పై 18 శాతం జిఎస్‌టి అనుచితం

కాగితం విలాస వస్తువు కాదు

తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ ఆందోళన

బిజినెస్ బ్యూరో : కేంద్ర ప్రభుత్వం కాగితంపై 18 శాతం వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వేసిందని.. ఇది అనుచితమని తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అభిషేక్ విజయవార్జీ అన్నారు. పేపర్ విలాస వస్తువు కాదని.. ఇది అత్యవసర వస్తువని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, ప్రచురణకర్తలు, ప్రింటర్లు, ప్యాకేజింగ్ పరిశ్రమ సహా సమాజంలో ఎంతో మంది ప్రతిరోజూ ఉపయోగించే ఒక అత్యవసర వస్తువు కాగితం అన్నారు. దీనిపై ఇటీవల జిఎస్‌టిని 18 శాతానికి పెంచడం వల్ల విద్య, సంబంధిత పరిశ్రమలపై అధిక భారం పడుతుందన్నారు. కాగితం కేజీ రూ.70, జిఎస్‌టి ఐదు శాతం కలిపితే రూ.73.50 అవుతుందన్నారు. అదే 18 శాతం జిఎస్‌టి అయితే రూ.82.60 అవుతుందన్నారు. కిలోపై అదనంగా 12 శాతం భారం పడనుందన్నారు. నూతన జిఎస్‌టితో నోటుబుక్స్, పాఠ్య పుస్తకాలు, పరీక్ష పత్రాలు, ప్యాకేజింగ్, రోజువారీ ఉత్పత్తులపై అనేక రెట్లు పెరుగుతుందని చెప్పారు. దేశంలో కాగితం పరిశ్రమ అడవులను నరకడం లేదన్నారు. సొంతంగా చెట్లను సాగు చేస్తుందన్నారు. కాగితంపై జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు.



ఇందిరా గాంధీ వర్ధంతి, సర్దార్ పటేల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

(హనుమకొండ – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 31, 2026)



దేశ సమగ్రత, ఐక్యత కోసం తమ జీవితాలను అంకితం చేసిన మహనీయులు ఇందిరా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ అని వరంగల్ పశ్చిమ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి కొనియాడారు. భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి, భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను శనివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహనీయుల



చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. వందలాది సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి అఖండ భారత నిర్మాణానికి పునాది వేసిన ధీశాలి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ముఖ్యంగా హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడంలో ఆయన చూపిన దృఢ సంకల్పం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. అలాగే ఇందిరా గాంధీ 'గరీబీ హటావో' నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేయడంతో పాటు బ్యాంకుల జాతీయీకరణ, భూసంస్కరణలు వంటి కీలక నిర్ణయాలతో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. దేశ సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన ఇందిరా గాంధీ త్యాగం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈ మహనీయుల ఆశయ సాధనకు కట్టుబడి ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, టీపీసీసీ అధికార ప్రతినిధి కూచన రవళి, వరంగల్ ఏనుమాముల మార్కెట్ చైర్మన్ పులి ప్రియాంక, టీపీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాసరావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, మాజీ కార్పొరేటర్లు, డీసీసీ కమిటీ సభ్యులు, మండల, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి

-ఓయూ విద్యార్థి నేత ఎంగల తిరుపతి డిమాండ్!

31/10/2026: రేగొండ



గవర్నర్ కోటాలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు,ఓయూ, కేయూ విద్యార్థి జేఏసీ నేత, భూపాలపల్లి పద్మశాలి సంఘం నాయకుడు ఎంగల తిరుపతి డిమాండ్ చేశారు.శనివారం రేగొండ మండల కేంద్రములో ఆయన మాట్లాడుతూ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారని,ఎన్ఎస్యూఐ నుండి కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాలుగా నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు.

రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ "పేదోళ్ల డాక్టర్" గా గుర్తింపు పొందారని, మాదిగ హక్కుల దండోరా గౌరవ అధ్యక్షులుగా, ఫిజియోథెరపిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షులుగా, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బహుజన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు.

పార్టీ కోసం అనేక రాష్ట్రాల ఎన్నికల్లో ఇన్‌చార్జ్‌గా పనిచేసిన అనుభవం ఆయనకు ఉందని, ఆయనకు మద్దతుగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, 60కి పైగా ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయని గుర్తు చేశారు.

పేద, బడుగు, బలహీన వర్గాల నాయకుడైన డాక్టర్ రామకృష్ణకు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఇచ్చి, శాసన మండలిలో బహుజనుల గొంతుకను వినిపించే అవకాశం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధిష్టానాన్ని ఎంగల తిరుపతి కోరారు.



ఈ రోజు చిట్యాల మండలంలోని ఉరుమడ్ల, పిట్టంపెల్లి గ్రామాల్లోనూజూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గౌరవ ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ సర్పంచులు, అధికారులు, రైతులతో కలిసి ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర మాజీ డైరీ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ గుత్తా అమిత్ రెడ్డి గారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



క్లాక్ టవర్ సెంటర్ సుందరీకరణకు రూ.197.44 కోట్లు

సుందరీకరణ లోగోను ఆవిష్కరించిన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి







నిధులు కేటాయించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మేయర్

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి మరో ముందడుగు పడింది

స్మార్ట్ సిటీలో భాగంగా పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ సుందరీకరణకు రూ. 197.44 కోట్లు మంజూరయ్యాయి

క్లాక్ టవర్ సెంటర్లోని పాత ఆర్ అండ్ బి కార్యాలయం స్థలంలో కమర్షియల్ కాంప్లెక్స్, మల్టీప్లెక్స్, అదేవిధంగా క్లాక్ టవర్ సెంటర్ ను అధునాతన రీతిలో డెవలప్ చేయడానికి ప్రపంచ బ్యాంకు రూ. 138.21 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.59.23 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలన ఆమోదం తెలిపింది ఈ సందర్భంగా మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి గారు శనివారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని తన చాంబర్ లో మంజూరైన 197.44 కోట్ల నిధులతో చేపట్టే అభివృద్ధి పనుల లోగోను డిప్యూటీ మేయర్ మహమ్మద్ అఫ్రోజ్ అలీ అమేర్, కార్పొరేటర్లతో కలిసి ఆవిష్కరించారు కార్పొరేషన్ లోని క్లాక్ టవర్ సెంటర్ సుందరీకరణకు నిధులు మంజూరు చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి గారికి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి ఈ సందర్భంగా మేయర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,



నకిరేకల్ నియోజకవర్గం

కేతేపల్లి మండలం, గూడివాడ గ్రామానికి చెందిన రాచకొండ ఎల్లమ్మ గారు అనారోగ్యంతో మృతి చెందగా, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు వారి నివాసానికి వెళ్లి, పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



హైదరాబాద్

నకిరేకల్ పట్టణ వాస్తవ్యులు గజ్జల రామకృష్ణ గారి కూతురి వివాహ నిశ్చితార్థ కార్యక్రమం హైదరాబాద్ జరగగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు హాజరై కాబోయే దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఇందిరా గాంధీ సేవలు, త్యాగాలు దేశ చరిత్రలో చిరస్మరణీయం

చిట్యాల టౌన్ భారత మాజీ ప్రధానమంత్రి, దివంగత శ్రీమతి ఇందిరా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా చిట్యాల పట్టణంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు





లర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు, విజయ డైరీ చైర్మన్ శ్రీ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి గారు పాల్గొని ఇందిరా గాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ఇందిరా గాంధీ చేసిన కృషి, దేశ అభివృద్ధికి ఆమె అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశం కోసం ఆమె చేసిన త్యాగాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పందిరి గీత రమేష్ గారు , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పోకల దేవదాసు గారు , టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దులపూరి కృష్ణ గారు , మండల పార్టీ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య గారు , కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







నకిరేకల్ నియోజకవర్గం

నార్కెట్‌పల్లి మండలం, బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో ఏర్పాటు చేసిన ఐ కే పి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేస్తుందని, కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళా సంఘాల గ్రూప్ లు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాండ్లు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



ఆత్మకూరు వార్తలు

హైదరాబాద్ ఆర్ట్ గ్యాలరీలో కంటికి విందుగా 'పద్మ వినాయకుడి' అద్భుత చిత్రం!

360 డిగ్రీల ప్రత్యేక నేత్రాలతో ఆకట్టుకుంటున్న సూర్యాపేట చిత్రకారిణి కళాఖండం

బంజారాహిల్స్:అక్టోబర్30 బంజారాహిల్స్‌లోని కళింగ కల్చరల్ సెంటర్‌లో ప్రారంభమైన 'కళా స్పందన్ ఆర్ట్ ఫేర్' ప్రదర్శనలో సూర్యాపేట జిల్లాకు చెందిన ప్రముఖ ఇందూరు అరుణారెడ్డి చిత్రకారిణి గీచిన శ్రీ వినాయకుని చిత్రపటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని దాదాపు 22 రోజుల పాటు రోజుకు 12 నుండి 14 గంటల పాటు కష్టపడి ఆమె ఈ అద్భుత కళాఖండాన్ని ప్రాణం పోశారు.



పద్మ వినాయకుని ప్రత్యేకతలు

పద్మ వినాయకుడి రూపం

కేరళ ప్రాంతంలో ఎక్కువగా పూజించే 'మురళి వినాయకుడి' శైలిలో చిత్రీకరించిన ఈ రూపాన్ని 'పద్మ వినాయకుడు' అని పిలుస్తారు. చిత్రం అంతటా ఎంతో మనోహరమైన పద్మాలు (తామర పువ్వులు) దర్శనమిస్తాయి.

360 డిగ్రీల అద్భుత నేత్రాలు

ఈ చిత్రపటం ప్రధాన ప్రత్యేకత ఏంటంటే... గణనాథుని నేత్రాలు. మనం ఏ కోణం నుంచి (360 డిగ్రీల కోణంలో ఎటు వైపు నిలబడి చూసినా) చూసినా స్వామివారి చూపులు నేరుగా మన వైపే చూస్తున్నట్టుగా, మనతో ప్రయాణిస్తున్నట్టుగా భావన కలగడం ఈ చిత్రకళా ప్రావీణ్యతకు నిదర్శనం.

విలువ రూ. 65,000

ఎంతో నిష్ఠతో, నాణ్యమైన వర్ణాలతో రూపుదిద్దుకున్న ఈ విశిష్టమైన కళాఖండం ధరను సుమారు రూ. 65,000గా నిర్ణయించారు.

ఆర్ట్ గ్యాలరీని సందర్శిస్తున్న కళాప్రేమికులు, ఆర్ట్ కలెక్టర్లు ఈ 'పద్మ వినాయకుడి' చిత్రాన్ని తిలకించి, చిత్రకారిణి నైపుణ్యాన్ని, ఆమె పడ్డ కష్టాన్ని ముక్తకంఠంతో ప్రశంసిస్తున్నారు.

కామ్రేడ్ మేకల రవి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

-ప్రజాసంఘాల నేతలు మంద కుమార్, డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, చుంచు రాజేందర్ ,పుట్ట రవి,మాదాసి సురేష్!







31/10/2026: వరంగల్

వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పేదల పక్షాన అలుపెరుగని పోరాటం చేసిన కామ్రేడ్ మేకల రవి మరణం తెలంగాణ ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఎమ్మెస్పీ జాతీయ నాయకుడు మంద కుమార్ మాదిగ, మాదిగ హక్కుల దండోరా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పెరమాండ్ల రామకృష్ణ,దళిత బహుజన ప్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, ఎంఆర్పిఎస్ రాష్ట్ర నేత పుట్ట రవి మాదిగ, ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మేకల రవి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

సిపిఐ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యులుగా పార్టీని బలోపేతం చేయడంలో ఆయన కృషి మరువలేనిది. ముఖ్యంగా నిరుపేదలకు పక్కా ఇళ్లు కావాలని, గుడిసేవాసుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు చిరస్మరణీయం.భూమి, ఇల్లు, జీవనోపాధి కోసం, దళిత, బహుజన, కార్మిక, రైతు సమస్యలపై ఆయన జీవితాంతం పోరాడారని కొనియాడారు.ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నేతలు సంఘీ ఏలేందర్,కంది కట్ల విజయ్ మాదిగ ,చుంచు నరేష్,తడుగుల విజయ్, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

కొకొండలో మేకల తిరుపతమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

?(నడికూడ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 31, 2026)

?నడికూడ మండలం కొకొండ గ్రామానికి చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు మేకల తిరుపతమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి శనివారం ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొకొండకు చేరుకుని తిరుపతమ్మ భౌతికకాయాన్ని దర్శించుకున్నారు.



?అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. తిరుపతమ్మ మృతి చెందడం తీవ్ర విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఆ కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని, అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

ప్రత్యేక అవసరాల విద్యా బోధకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవంబర్ 5 తుది గడువు.. నెలకు రూ.16,500 గౌరవ వేతనం

నల్లగొండ,అన్వేషనేత్రం, అక్టోబర్ 31,

నల్గొండ జిల్లాలోని 34 పీఎం శ్రీ పాఠశాలల్లో అతిథి ప్రత్యేక అవసరాల విద్యా బోధకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన ఐదు నెలల పాటు, మార్చి 2027 వరకు విధులు నిర్వహించేందుకు ఎంపికైన వారికి నెలకు రూ.16,500 గౌరవ వేతనం చెల్లించనున్నట్లు పేర్కొన్నారు.

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు డిగ్రీతో పాటు ప్రత్యేక విద్యలో బీఈడీ లేదా సాధారణ బీఈడీతోపాటు ప్రత్యేక విద్యలో పీజీ వృత్తిపరమైన అర్హత లేదా డిప్లొమా కలిగి ఉండాలి. మానసిక వైకల్యం, బహుళ వైకల్యం, చలన వైకల్యం, మస్తిష్క పక్షవాతం వంటి విభాగాల్లో ప్రత్యేక విద్యలో పీజీ డిప్లొమా, దృష్టిలోపం విభాగంలో ద్వితీయ స్థాయి ఉపాధ్యాయ



శిక్షణ కోర్సు, వినికిడి లోపం ఉన్నవారికి బోధనలో సీనియర్ డిప్లొమా, దృష్టిలోపం విభాగంలో బీఏ, బీఈడీ అర్హతలు కలిగిన వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

స్థానిక గ్రామం లేదా మండలానికి చెందిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు, మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. సంబంధిత రంగంలో అనుభవం ఉన్నవారికి అదనపు ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులు కేటాయించిన భవిత కేంద్రం లేదా పాఠశాలలో విధులు నిర్వహించాల్సి ఉంటుందని, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల అవసరాలకు అనుగుణంగా సేవలు అందించాల్సి ఉంటుందని వివరించారు.

ఖాళీల వివరాలు సంబంధిత మండల విద్యాశాఖ అధికారుల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత పాఠశాల ఉన్న మండల విద్యాశాఖ అధికారికి స్వయంగా దరఖాస్తులు సమర్పించాలి. దరఖాస్తుతోపాటు పదో తరగతి, ఇతర విద్యార్హతల ధ్రువపత్రాలు, పునరావాస మండలి నమోదు ధ్రువీకరణ పత్రం, స్థానికత, నివాస ధ్రువపత్రాలు, అవసరమైన ఇతర పత్రాల నకళ్లను జతచేయాలి.

పూర్తి చేసిన దరఖాస్తులను నవంబర్ 5వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా సమర్పించాలని కలెక్టర్ సూచించారు. నియామకానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ అభ్యర్థుల ధ్రువపత్రాలు, పునరావాస మండలి నమోదు వివరాలను పరిశీలించి ఎంపిక చేపడుతుందని తెలిపారు. గడువు ముగిసిన తర్వాత అందిన దరఖాస్తులను స్వీకరించబోమని స్పష్టం చేశారు.

ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో పరకాల ఏసీపీ సతీష్ బాబు వార్షిక తనిఖీలు





(ఆత్మకూరు - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 31, 2026)

వార్షిక తనిఖీల్లో భాగంగా పరకాల అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) సతీష్ బాబు శనివారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి విస్తృత తనిఖీలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతి మరియు శాంతిభద్రతల పరిస్థితిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ సతీష్ బాబు మాట్లాడుతూ.. స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ, వారి ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం చేయాలని సూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఆత్మకూరు ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ బాబూలాల్‌తో పాటు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్‌పెక్టర్లు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే దుష్ఫలితాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు, ర్యాలీ

?(ఆత్మకూరు - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 31, 2026)

?పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలపై విద్యార్థులు, ప్రజల్లో చైతన్యం నింపేందుకు ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అవగాహన సదస్సు మరియు ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల కుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వైద్యాధికారి డాక్టర్ స్పందన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

?ఈ సందర్భంగా డాక్టర్ స్పందన మాట్లాడుతూ.. సిగరెట్, బీడీ, గుట్కా మరియు ఇ-సిగరెట్ల వాడకం వల్ల నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల సంబంధిత తీవ్ర వ్యాధులు, గుండె జబ్బులు సంభవించే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే పొగాకు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల పరిసరాలలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలను అరికట్టేలా విద్యార్థులు "పొగాకు మానండి -- ఆరోగ్యాన్ని కాపాడండి" అనే నినాదాలతో కూడిన ప్లకార్డులు చేతబూని ఆత్మకూరు పురవీధుల్లో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.

?పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల కుమారి మాట్లాడుతూ.. పాఠశాల పరిసరాల 100 గజాల పరిధిలో పొగాకు ఉత్పత్తుల అమ్మకాలు చట్టరీత్యా తీవ్ర నేరమని హెచ్చరించారు. తమ పాఠశాలను సంపూర్ణ 'పొగాకు రహిత విద్యాసంస్థ'గా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు జీవితంలో ఎలాంటి పొగాకు ఉత్పత్తులను వాడబోమని సమష్టి ప్రతిజ్ఞ చేశారు.

?ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నిర్మల కుమారి, డాక్టర్ స్పందన, ఉపాధ్యాయుడు రాజు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్ఓ) ఖలీమ్ జునైద్, హెల్త్ సూపర్‌వైజర్ రమేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఆశా కార్యకర్తలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



పట్టభద్రుల ఓటు నమోదులో బీజేపీ ముందడుగు: మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి





?(ఆత్మకూరు - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 31, 2026)

?వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల గొంతుకను శాసనమండలిలో బలంగా వినిపించేందుకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో శనివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.

?ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టభద్రులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలు మరియు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న భారతీయ జనతా పార్టీకి పట్టభద్రులు అండగా నిలవాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన సాధనమని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకుని ప్రజాస్వామ్య బలోపేతంలో భాగస్వాములు కావాలని స్పష్టం చేశారు.

?ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల మండల కన్వీనర్ ఇర్సుల్ల సదానందం, బిజెపి జిల్లా నాయకులు సముద్రాల రవి, అల్లి మహేందర్, మందపెల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి: మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

?(నడికూడ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 31, 2026)

?వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల (గ్రాడ్యుయేట్స్) ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి సూచించారు. నడికూడ మండల కేంద్రంలోని మారుతి గార్డెన్స్‌లో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

?ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పట్టభద్రుడి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయించేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. గతంలో ఓటరుగా నమోదైన వారు కూడా ఈ నూతన ఓటరు జాబితాలో తిరిగి దరఖాస్తు చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ఒక్క పట్టభద్రుడు కూడా ఓటరు హక్కుకు దూరం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ?ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాంబారి సమ్మారావు మాట్లాడుతూ.. పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పాల్గొని, గ్రామాల వారీగా అర్హులను గుర్తించి నమోదు చేయించాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన విభాగం నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కామ్రేడ్ మేకల రవి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు





-ప్రజాసంఘాల నేతలు మంద కుమార్, చుంచు రాజేందర్ ,పుట్ట రవి,మాదాసి సురేష్!

వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పేదల పక్షాన అలుపెరుగని పోరాటం చేసిన కామ్రేడ్ మేకల రవి మరణం తెలంగాణ ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఎమ్మెస్పీ జాతీయ నాయకుడు మంద కుమార్ మాదిగ,దళిత బహుజన ప్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, ఎంఆర్పిఎస్ రాష్ట్ర నేత పుట్ట రవి మాదిగ, ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మేకల రవి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యులుగా పార్టీని బలోపేతం చేయడంలో ఆయన కృషి మరువలేనిది. ముఖ్యంగా నిరుపేదలకు పక్కా ఇళ్లు కావాలని, గుడిసేవాసుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు చిరస్మరణీయం.భూమి, ఇల్లు, జీవనోపాధి కోసం, దళిత, బహుజన, కార్మిక, రైతు సమస్యలపై ఆయన జీవితాంతం పోరాడారని కొనియాడారు.ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నేతలు కంది కట్ల విజయ్ మాదిగ ,చుంచు నరేష్,తడుగుల విజయ్, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాలి

-పేదోళ్ల డాక్టర్ ను ప్రభుత్వం గుర్తించాలి!

-రామకృష్ణకు 30 మందికి పైగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీల మద్దతు!

-60కి పైగా ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం!

-రామకృష్ణకు అవకాశం ఇస్తే సమాజానికి మేలు!

-తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, స్వేరో నాయకుడు,కేయూ నేత ఏకు అనిల్!

31/10/2026: చిట్యాల

గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు అవకాశం కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, స్వేరోస్ నాయకుడు,కేయూ విద్యార్థి జేఏసీ నాయకులు ఏకు అనిల్ కుమార్ డిమాండ్ చేశారు.

శనివారం భూపాలపల్లి జిల్లా చిట్యాలలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఎన్ఎస్యూఐ విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ, దళిత, ఆదివాసీ, బహుజన వర్గాల సంక్షేమం కోసం పోరాడుతున్నారని అన్నారు.

రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గా, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షులుగా పేదలకు వైద్య, సామాజిక సేవలు అందిస్తూ "పేదోళ్ల డాక్టర్" గా గుర్తింపు పొందారని తెలిపారు.

పార్టీ కోసం పలు రాష్ట్రాల ఎన్నికల్లో ఇన్‌చార్జ్‌గా పనిచేశారని, ఆయనకు మద్దతుగా 30 మంది మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు సిఫారసు లేఖలు ఇచ్చారని, వరంగల్ ప్రెస్ క్లబ్ లో 60కి పైగా ప్రజా సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మద్దతు తెలిపాయని పేర్కొన్నారు.

డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు ఎమ్మెల్సీ అవకాశం ఇస్తే పెద్దల సభలో పేదలు, బహుజనుల గొంతుకను బలంగా వినిపించే అవకాశం ఉంటుందని, కాబట్టి సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనాయకత్వం చొరవ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

దేశ ఐక్యత, సమగ్రత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు ఇందిరా గాంధీ



గారు. దేశ చరిత్రలో ఆమె చేసిన సేవలు, నాయకత్వం చిరస్మరణీయంగా నిలిచిపోతాయి. ఆమె ఆశయాలు, దేశ సేవా స్ఫూర్తి మనందరికీ ఎల్లప్పుడూ ఆదర్శప్రాయంగా నిలవాలి. ఆ మహానేతకు ఇదే మా ఘన నివాళి

క్లాక్ టవర్ సెంటర్ సుందరీకరణకు రూ.197.44 కోట్లు

ప్రపంచ బ్యాంకు రూ.138.21 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.59.23 కోట్లు

అన్ని డివిజన్ల సమగ్ర అభివృద్ధే లక్ష్యం

అభివృద్ధి పనుల లోగోను ఆవిష్కరించిన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి

నల్లగొండ,అక్టోబర్ 31 (అన్వేషణ నేత్రం ప్రతినిధి): నల్లగొండ నగర అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడిందని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలోని ప్రధాన కూడలైన క్లాక్ టవర్ సెంటర్‌ను ఆధునిక హంగులతో సుందరీకరించేందుకు ప్రపంచ బ్యాంకు రూ.138.21 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.59.23 కోట్లతో మొత్తం రూ.197.44 కోట్ల నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఈ నిధులతో చేపట్టనున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పూర్తయితే క్లాక్ టవర్ సెంటర్‌కు నూతన రూపురేఖలు రానున్నాయని ఆమె తెలిపారు. క్లాక్ టవర్ సెంటర్‌లోని పాత ఆర్‌అండ్‌బీ కార్యాలయ స్థలంలో కమర్షియల్ కాంప్లెక్స్, మల్టీప్లెక్స్ నిర్మించడంతో పాటు పరిసర ప్రాంతాలను ఆధునిక రీతిలో అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు.

ఈ నేపథ్యంలో శనివారం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నగరంలోని అన్ని డివిజన్లను పార్టీలకతీతంగా సమగ్రంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని మేయర్ స్పష్టం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ఇప్పటికే నగరంలో కోట్లాది రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి డివిజన్‌లో నెలకొన్న సమస్యలను కార్పొరేటర్లు తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమావేశంలో పలువురు కార్పొరేటర్లు తమ డివిజన్ల పరిధిలోని కాలనీల్లో నెలకొన్న తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, డ్రైనేజీ సమస్యలను మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.

సాధారణ కౌన్సిల్ సమావేశం ముగిసిన అనంతరం మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి క్లాక్ టవర్ సెంటర్ అభివృద్ధి పనులకు సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా





భారీ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అఫ్రోజ్ అలీ అమేర్, కార్పొరేటర్లు గుమ్మల జానకి మోహన్ రెడ్డి, అబ్బగోని కవిత రమేష్, గోగుల గణేష్, వజ్జ సంతోషిణి రమేష్, పెరిక స్వాతి, రెగట్టే అండాలు, పాలకూరి సుమలత తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే క్లాక్ టవర్ సెంటర్ ఆధునిక వాణిజ్య, వినోద కేంద్రంగా అభివృద్ధి చెందడంతో పాటు నగరానికి కొత్త ఆకర్షణగా నిలవనుంది.



ఓటు హక్కుల పరిరక్షణకు ఢిల్లీలో కాంగ్రెస్ సమరభేరి

భారీగా తరలివస్తున్న కాంగ్రెస్ శ్రేణులు.. నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరు: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి





నల్లగొండ /హైదరాబాద్,అక్టోబర్ 31 (అన్వేషనేత్రం ప్రతినిధి)

: ఓటర్ల హక్కుల పరిరక్షణ, రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యంగా రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశ రాజధాని ఢిల్లీలో చేపట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా విశేష స్పందన లభిస్తోందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో ఢిల్లీకి తరలివస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకుని సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలపై రాజకీయ కక్ష సాధింపునకు ఉపయోగిస్తోందని కోమటిరెడ్డి విమర్శించారు. 400 ఎంపీ స్థానాలు గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామన్న భాజపా నేతల ఆలోచనలను గతంలో ప్రజలు తమ ఓటుతో తిప్పికొట్టారని గుర్తుచేశారు. అయినప్పటికీ ఎన్నికల వ్యవస్థను ప్రభావితం చేసి అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రాహుల్ నాయకత్వంలో మరో సత్యాగ్రహం దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ సత్యాగ్రహ మార్గంలో సాగించిన పోరాట స్ఫూర్తితోనే రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ఇది కేవలం కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన పోరాటం కాదని, దేశ భవిష్యత్తు, పౌరుల హక్కులను కాపాడాలనుకునే ప్రతి ఒక్కరి పోరాటమని అన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, ఆ హక్కును బలహీనపరిచే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని డిమాండ్ చేశారు.నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరుఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించే నిరసన కార్యక్రమానికి తరలిరావాలని రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపుతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీ బాట పట్టాయని కోమటిరెడ్డి తెలిపారు. ఉద్యమానికి వస్తున్న స్పందనను చూసి కేంద్ర ప్రభుత్వం భయపడి, నిరసనకారులు ఢిల్లీ చేరకుండా రవాణా సదుపాయాలకు ఆటంకాలు కల్పిస్తూ నిర్బంధాలకు పాల్పడుతోందని ఆరోపించారు. రైళ్లను నిలిపివేయగలరేమో కానీ ప్రజల ప్రజాస్వామ్య ఆకాంక్షలను అడ్డుకోలేరని వ్యాఖ్యానించారు. ఎన్ని అడ్డంకులు, నిర్బంధాలు ఎదురైనా వెనక్కి తగ్గేది లేదని, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత నెలకొనే వరకు, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

దేశ సమగ్రతను కాపాడడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

జాతీయ ఐక్యత దినోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్

అన్వేషనేత్రం నల్గొండ అక్టోబర్ 31:-

దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. భారత ఉక్కుమనిషి ,తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151 వ జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన "జాతీయ ఐక్యత దినోత్సవానికి" ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ యువకుడిగా ఉన్నప్పటినుండే భారతదేశ స్వాతంత్రం కోసం కృషి చేశారని, మహాత్మా గాంధీ పిలుపుమేరకు స్వాతంత్ర ఉద్యమంలో, సహాయ నిరాకరణ ఉద్యమంలో, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ ల తో కలిసి భారతదేశ స్వాతంత్రం కోసం పని చేశారని, దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. భారతదేశం స్వాతంత్రం పొందిన తర్వాత సంస్థనాల విలీనం సందర్భంగా హైదరాబాద్ సంస్థానాన్ని సర్దార్ వల్లభాయ్ పటేల్




1948 సెప్టెంబర్ 17న విలీనం చేసిన తీరును అందరూ స్మరణకు తెచ్చుకోవాలన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలకు గుర్తుగా గుజరాత్ రాష్ట్రం,నర్మదా జిల్లాలోని కెవాడియాలో "స్టాచ్యూ ఆఫ్ యూనిటీని" నర్మదా నది ఒడ్డున ఏర్పాటు చేయడం జరిగిందని, జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా నుండి ఒక ప్రతినిధి బృందం కేవాడియా కు వెళ్లడం జరిగిందని తెలిపారు. జిల్లా, ప్రాంతాన్ని విచ్ఛిన్నం చేసే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విచ్ఛిన్న శక్తుల ప్రయత్నాలను తిప్పి కొట్టాలని, దేశ సమైక్యతను, సమగ్రతను ప్రతి ఒక్కరు కాపాడేందుకు కృషి చేయాలని ఆయన పునరుద్ఘాటించారు. "రాష్ట్రీయ ఏక్తా దివస్" సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారందరి చేత జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.



RNI.No. TELTEL/2010/32434
అక్షయవేదిక
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

ఆట



మరో సిరీస్ నుంచి హార్దిక్

పాండ్యా అవుట్

ఆస్ట్రేలియా ఎ జట్టుతో పుదుచ్చేరి వేదికగా జరిగే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం భారత ఎ జట్టులో కీలక మార్పు చోటుచేసుకుంది. టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తాజా గాయం కారణంగా ఈ సిరీస్ మొత్తానికి దూరం అయ్యాడు. అతని స్థానంలో ముంబైకి చెందిన సూర్యాంశ్ షెడ్గె ఎంపికయ్యాడు. ఈ నెల 6, 9, 11 తేదీల్లో టీమిండియా ఏ– ఆస్ట్రేలియా ఏ జట్ల మధ్య ఈ మ్యాచ్ లు జరుగనున్నాయి. తన సత్తా నిరూపించుకోవడానికి షెడ్గెకు సువర్ణావకాశాన్ని లభించినట్టయింది. హార్దిక్ పాండ్యాను వరుస గాయాల బెడద వదలట్లేదు. బెంగళూరు నేషనల్ క్రికెట్ అకాడమీలో ఫిట్‌నెస్ టెస్ట్ సందర్భంగా అతని కుడి పిక్క భాగంలో తీవ్ర అసౌకర్యం తలెత్తింది. అనంతరం నిర్వహించిన ఎంఆర్ఐ స్కానింగ్‌లో అతనికి మైల్డ్ ఇంట్రామెడుల్లరీ ఎడెమా సమస్య ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. ఫలితంగా.. రాబోయే న్యూజిలాండ్ పర్యటనకు సైతం అతను ఎంపిక కావడం అనుమానమే. ఈ సిరీస్ కంటే ముందే పూర్తి ఫిట్‌నెస్ సాధించి జాతీయ జట్టులోకి తిరిగి రావాలనే పాండ్యా సుదీర్ఘ నిరీక్షణకు మళ్లీ గట్టి ఎదురుదెబ్బ తగిలింది. హార్దిక్ పాండ్యాతో పాటు హర్షిత్ రాణా కూడా ఇప్పట్లో కోలుకోవడం కష్టంగానే కనిపిస్తోంది. గాయం కారణంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ లో ఉంటోన్నాడీ ఫాస్ట్ బౌలర్. దీనివల్ల ఇప్పటికే ఆఫ్ఘనిస్తాన్, వెస్టిండీస్ సిరీస్ లను చేజార్చుకోవాల్సి వచ్చింది. ఆసియా గేమ్స్ కూ దూరం అయ్యాడు. ప్రస్తుతం అతని ఫిట్ నెస్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే న్యూజిలాండ్ పర్యటనకు కూడా అందుబాటులో ఉండకపోవచ్చని చెబుతున్నారు.అటు షెడ్గె కూడా కొంతకాలం పాటు గాయాలతో సతమతం అయ్యాడు. కండరాల నొప్పితో ఇబ్బంది పడ్డాడు. దేశవాళీ టోర్నీలకు దూరం అయ్యాడు. బెంగళూరులో బీసీసీఐకి చెందిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ లో గడిపాడు. తాజాగా అతను పూర్తి ఫిట్ నెస్ సాధించడంతో బీసీసీఐ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తుది పరీక్షల అనంతరం పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లు నిర్ధారణ కావడంతో నేరుగా పుదుచ్చేరిలో ఉన్న భారత–ఎ తో చేరాడు. ఈ ఏడాది ఐర్లాండ్, ఇంగ్లాండ్, జింబాబ్వే పర్యటనల్లో భారత్ తరఫున మూడు అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు ఆడాడు సూర్యాంశ్. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబై చాంపియన్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. శ్రీలంకలో జరిగిన ముక్కోణపు సిరీస్‌లోనూ భారత్ 'ఎ' తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడీ ఆల్ రౌండర్. అక్కడ మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగి అయిదు మ్యాచ్‌ల్లో 147 పరుగులు చేశాడు. హార్దిక్ పాండ్యా తరహాలోనే బ్యాటింగ్, బౌలింగ్ రెండింట్లోనూ రాణించే సత్తా అతనికి ఉంది.






ప్రయోగాలు చేయడానికి ఎక్కువ సమయం లేదు

వచ్చే ఏడాది భారత్ వేదికగా జరిగే వన్డే క్రికెట్ వరల్డ్ కప్ పై టీమిండియా కెప్టెన్ శుభ్ మన్ గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. నిన్న వెస్టిండీస్ తో జరిగిన మూడో వన్డేలో భారత్ ఓటమి పాలైన నేపథ్యంలో గిల్.. వచ్చే వరల్డ్ కప్ లో జట్టు కూర్పుపై ఈ వ్యాఖ్యలు చేశాడు. వరల్డ్ కప్ కోసం టీమ్ లో ప్రయోగాలు చేయడానికి ఎక్కువ సమయం లేదని, త్వరగా కుదురుకోవాల్సి ఉందని జట్టులో ఆటగాళ్లను ఉద్దేశించి వ్యాఖ్యానించాడు. వెస్టిండీస్ తో తొలి రెండు వన్డేలు ఆడిన జట్టులో పలు మార్పులు చేసి మూడో వన్డేలో బరిలోకి దిగి జట్టు ఓటమి పాలైన నేపథ్యంలో గిల్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ముఖ్యంగా తర్వాతి సిరీస్ నుండే ప్రపంచ కప్‌లో ఆడబోయే జట్టు కూర్పుతో బరిలోకి దిగాలని గిల్ భావిస్తున్నాడు. డిసెంబర్ 2019 తర్వాత స్వదేశంలో వెస్టిండీస్ చేతిలో భారత్ తన మొదటి వన్డే ఓటమిని చవిచూడటంతో ఇకపై ప్రయోగాల జోలికి వెళ్లకుండా వరల్డ్ కప్ ఆడే జట్టుతోనే బరిలోకి దిగాలని గిల్ ప్లాన్ చేస్తున్నాడు. వెస్టిండీస్ తో తొలి రెండు వన్డేలు ఆడిన జట్టులో పలు మార్పులు చేసి మూడో వన్డేలో బరిలోకి దిగి జట్టు ఓటమి పాలైన నేపథ్యంలో గిల్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ముఖ్యంగా తర్వాతి సిరీస్ నుండే ప్రపంచ కప్‌లో ఆడబోయే జట్టు కూర్పుతో బరిలోకి దిగాలని గిల్ భావిస్తున్నాడు. డిసెంబర్ 2019 తర్వాత స్వదేశంలో వెస్టిండీస్ చేతిలో భారత్ తన మొదటి వన్డే ఓటమిని చవిచూడటంతో ఇకపై ప్రయోగాల జోలికి వెళ్లకుండా వరల్డ్ కప్ ఆడే జట్టుతోనే బరిలోకి దిగాలని గిల్ ప్లాన్ చేస్తున్నాడు. విండీస్ తో సిరీస్ గెల్చుకున్నా, మూడో వన్డేలో ఓటమి తర్వాత గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. నిజాయితీగా చెప్పాలంటే, ప్రయోగాలు చేయడానికి అంత సమయం లేదన్నాడు. తాము ఆడాలనుకుంటున్న జట్టు కూర్పుతోనే బరిలోకి దిగాలని అనుకుంటున్నట్లు వెల్లడించాడు. తదుపరి సిరీస్ నాటికి తమకు కావాల్సిన ఆటగాళ్లందరూ అందుబాటులోకి వస్తారని ఆశిస్తున్నానని గిల్ తెలిపాడు. ప్రపంచ కప్‌లో తాము ఏ కూర్పుతో ఆడాలనుకుంటున్నామో, ఆ కూర్పుతోనే ఆడటం ప్రారంభించాలనుకుంటున్నామని తేల్చిచెప్పేశాడు. వాస్తవానికి విండీస్ తో సిరీస్ జరుగుతున్న సమయంలోనే 2026 ఆసియా క్రీడలు కూడా జరగడంతో, ఆ జట్టులో సభ్యుడిగా ఉన్న టీమిండియా ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. అలాగే గాయం కారణంగా హార్దిక్ పాండ్యా కూడా జట్టుకు అందుబాటులో లేడు. వివిధ కారణాల వల్ల ఆటగాళ్లు జట్టుకు దూరమవ్వడం నిరాశ కలిగించే విషయమని గిల్ అభిప్రాయపడ్డాడు. దీంతో రాబోయే సిరీస్ లకు బుమ్రా, హార్దిక్ లను జట్టులోకి తీసుకుని ఆడించేందుకు గిల్ సిద్ధమవుతున్నాడు.

RNI.No. TELTEL/2010/32434
అక్షయవేదిక
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సినిమా CINEMA



వారణాసిలో మరో సర్‌ప్రైజ్..

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న వారణాసిపై రోజురోజుకూ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కేవలం తెలుగు ప్రేక్షకుల కోసమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందిస్తున్నారు. అందుకే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కూడా సోషల్ మీడియాలో విపరీతమైన ఆసక్తిని క్రియేట్ చేస్తోంది. రాజమౌళి గత చిత్రాలైన బాహుబలి, ఆర్ఆర్ఆర్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. అయితే వారణాసి విషయంలో మాత్రం ఆయన మరింత భారీగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

అతనికి నేను

ఒకే చెప్పేశా..

టాలీవుడ్‌లో కథానాయికగా అడుగుపెట్టి దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్న నటి అనుష్క శెట్టి. గ్లామర్ పాత్రలతో కెరీర్ ప్రారంభించిన ఆమె.. ఆ తర్వాత నటనకు ప్రాధాన్యత ఉన్న విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. ముఖ్యంగా అరుంధతి, బాహుబలి, రుద్రమదేవి, భాగమతి వంటి సినిమాలు అనుష్కకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చాయి. అయితే సినిమాల్లో ఎంత పాపులారిటీ ఉన్నప్పటికీ.. వ్యక్తిగత విషయాల విషయంలో మాత్రం అనుష్క చాలా ప్రైవేట్‌గా ఉంటారు. తన వ్యక్తిగత జీవితం గురించి పెద్దగా మాట్లాడేందుకు ఇష్టపడని ఈ స్వీటీ.. అప్పుడప్పుడు ఇంటర్వ్యూల్లో తన జీవితానికి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకుంటుంటారు. అలాంటి ఓ సందర్భంలో ఆమె చెప్పిన చిన్ననాటి ప్రేమ జ్ఞాపకం ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన చిన్ననాటి రోజులను గుర్తు చేసుకున్న అనుష్క.. తాను ఆరో తరగతిలో ఉన్నప్పుడు జరిగిన ఓ సరదా సంఘటనను పంచుకున్నట్లు సమాచారం. ఓ అబ్బాయి తన దగ్గరకు వచ్చి నేరుగా 'ఐ లవ్ యు' అని చెప్పాడట. అయితే అప్పటికి ప్రేమ అంటే ఏమిటో, 'ఐ లవ్ యు' అనే మాటకు అసలు అర్థం ఏమిటో కూడా తనకు తెలియదని అనుష్క చెప్పుకొచ్చారు. ఆ మాట విన్న వెంటనే ఏం చేయాలో తెలియక అమాయకంగా 'సరే' అని చెప్పేశానని నవ్వుతూ గుర్తుచేసుకున్నారు. చిన్న వయసులో జరిగిన ఆ సంఘటనను ఇప్పుడు తలుచుకుంటే చాలా అమాయకంగా, అందంగా అనిపిస్తుందని ఆమె పేర్కొన్నారు. తన బాల్యంలో మిగిలిపోయిన మధురమైన జ్ఞాపకాల్లో అదొకటని చెప్పడంతో.. అనుష్క అభిమానులు కూడా ఈ విషయాన్ని ఆసక్తిగా షేర్ చేస్తున్నారు.అనుష్క వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో రకరకాల వార్తలు, ఊహాగానాలు వినిపిస్తూనే ఉంటాయి. ముఖ్యంగా ఆమె వివాహం ఎప్పుడు జరుగుతుంది.? ఎవరిని పెళ్లి చేసుకోబోతున్నారు.? అనే ప్రశ్నలు అభిమానుల్లో చాలాకాలంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అదే సమయంలో ఓ పాన్ ఇండియా హీరోతో అనుష్కకు ప్రేమ సంబంధం ఉందంటూ గతంలో పలు సందర్భాల్లో వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే అలాంటి ప్రచారాలపై ఇద్దరూ పలుమార్లు స్పందిస్తూ తాము మంచి స్నేహితులమని స్పష్టం చేసిన సందర్భాలు ఉన్నాయి. సినిమాల్లోకి రాకముందు అనుష్క ముంబైలో యోగా శిక్షకురాలిగా పనిచేశారు. ఆ సమయంలో దర్శకుడు పూరీ జగన్నాథ్ దృష్టిలో పడటంతో.. నాగార్జున హీరోగా తెరకెక్కిన 'సూపర్' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత వరుస సినిమాలతో దూసుకుపోతుంది.





Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434